05ATP27_05ATP27.qxd 14-04-2023 PM 11:46 Page 1



## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు


అంబేద్కర్ విగ్రహం వద్ద వైకాపా నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : పట్టణంలో శుక్రవారం వైకాపా పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ సరి ్కల్‌లో వున్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం ఆయన చేసిన రాజ్యాంగరూపకల్పన ఎప్పటికి ఆచరణీయమైందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, ఎంపిపి విశాలాక్షి, మండల ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, పట్టణ, గ్రామీణ కన్వీనర్లు హుసేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు శివ, రమణ, వరదరాజులు, నరేష్, నాయకులు షఫి, రంగస్వామి, సుభాష్‌రెడ్డి, వక్ఫ్‌బోర్డుడైరెక్టర్ ఫయాజ్‌బాష, సికిందర్, అన్వర్, నూర్, రాజేష్, మధుసూదన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డీజిల్‌షెడ్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు


డీజిల్‌షెడ్‌లో కేక్ కట్ చేస్తున్న దృశ్యం

గుత్తి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : పట్టణంలోని రైల్వే డీజిల్‌షెడ్‌లో శుక్రవారం సీనియర్ డిఎంఇ రమేష్, రామాంజినేయులురెడ్డి, తిరుమలేష్‌రెడ్డిల ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షెడ్ ప్రాంగణంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. అనంతరం రైల్వేపార్కులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. అదేవిధంగా టిడిపి ఆధ్వర్యంలో హరినాథ్‌గౌడ్, రవిగౌడ్, బద్రివలి, దిల్‌కా శీనా ఆధ్వర్యంలో గుంతకల్లు రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు సమర్పించారు. ఎంఆర్‌పిఎస్ జిల్లా కమిటీ సభ్యురాలు సునీత ఆధ్వర్యంలో వేడుకలు కొనసాగాయి. సిపిఐ కార్యదర్శి రామదాసు, సిపిఎం కార్యదర్శి రామకృష్ణ, సిఐటియు కార్యదర్శి నిర్మల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. జనసేన మండల, పట్టణ కన్వీనర్లు చిన్నవెంకటేష్, పాటిల్ సురేష్‌ల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి, పెన్షనర్ల సంఘం కార్యాలయంలో అధ్యక్ష, కార్యదర్శులు అబూబకర్, కుళ్లాయిబాబుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. బిజెపి నాయకులు నారాయణరెడ్డి, తిమ్మారెడ్డి, మూలిరెడ్డి బాలకృష్ణల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. జనవిజ్ఞాన వేదిక డాక్టర్ రంగన్న, శ్రీధర్‌గౌడ్‌లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.

## ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు


అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

విడపనకల్లు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : వాడవాడలా భారత రాజ్యాంగనిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పంచాయతీల ఆవరణలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఎంపిపి కరణం పుష్పావతి, జెడ్‌పిటిసి హనుమంతు, పలు సంఘాల నాయకులు, ఇతర నాయకులు, తదితరులు అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడన్నారు. ప్రభుత్వ ఫలాలందరికి చెందాలని, సామాజికంగా, ఆర్థికంగా అందరినీ సమానంగా చూడాలని రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. విద్యార్థి దశ నుండే కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని వారు కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. బడుగు, బలహీన వర్గాల యొక్క అభివృద్ధి కోసం ఆయన ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చెన్నరాయుడు, సామాజిక కార్యకర్త ఆనంద్‌రాజ్, వార్డు మెంబర్ రాజేశ్వరి, ఎంఆర్‌పిఎస్ నాయకులు కెంగూరి ఎర్రిస్వామి, నాగేంద్ర, వీరప్ప, వైసిపి నాయకులు కరణం భీంరెడ్డి, బసన్న, భరత్‌రెడ్డి, రాజశేఖర్, ఉమాశంకర్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం


కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

విడపనకల్లు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : మండల కేంద్రంలో వైసిపి ఎస్‌సి సెల్ జిల్లా నాయకులు సుంకన్న సమక్షంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం స్థానిక అంబేద్కర్ కాలనీలో కొన సాగింది. వారి ఇంటింటికి వెళ్లి ప్రజలకు కలుసుకుని రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన స్టిక్కర్లను మరియు కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్నే మా భవిష్యత్తు జగనన్నే మా నమ్మకం అనే నినాదంతో ప్రజలతో మమేకం అవ్వడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గత ప్రభుత్వానికి జగన్ ప్రభుత్వానికి మధ్య వున్న తేడాను ప్రజలు గమనించాలని వారు కోరారు. నవరత్నాలు పథకాల ద్వారా అర్హులైన పేదలందరికి కూడా అనేక సంక్షేమ పథకాలను అందించిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. ప్రజలందరూ కూడా జగన్‌ను ఆశీర్వదించాలని వారు ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ నాగరాజు, మరియు గృహ సారథులు ఉలిగన్న, నాగరాజు, వైసిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆదర్శమూర్తి బాబాసాహెబ్ అంబేద్కర్

### -నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలి


అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న డోనేకల్లు సర్పంచు పి.ఎర్రమ్మ

విడవనకల్లు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : మండలంలోని డోనేకల్లు గ్రామంలో శుక్రవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను గ్రామసచివాలయంలో సర్పంచు పి.ఎర్రమ్మ, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైసిపి శ్రేణులు కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అందరిచేత ఆదరించబడుతున్న ఆదర్శమూర్తి స్ఫూర్తిప్రదాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్నారు. వైసిపి నాయకులు రాంబాబు మాట్లాడుతూ పథకాల అమలుతో పాటు రాజ్యాంగ పదవుల్లో కూడా ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు జగన్ అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. అంబేద్కర్ ఆశయాలను లక్ష్యాలను ముందుకు తీసుకపోవడంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వైసిపి నాయకులు పి.సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## దొరల చేతిలో దళితుల భూమి

### - కోర్టులో వాజ్యం నడుస్తున్న భూమికి.. తహశీల్దారు ఎండార్స్‌మెంట్ జారీ - న్యాయం చేయాలంటున్న దళిత కుటుంబం


తాళం వేసిన ఇంటి తలుపుకు ఎండార్స్‌మెంట్ కాపీ అంటించి ఉన్న దృశ్యం


న్యాయం చేయాలంటున్న బాధిత దళిత రైతు కుటుంబ సభ్యులు

సోమందేపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : పేదల భూములు అన్యాక్రాంతం కావడం అనాదిగా జరుగుతున్నదే, కుటుంబాలు బాగుపడాలని సర్కారు వారు ఎంతో మందికి డీ పట్టాలు ఇవ్వడం వాస్తవం. ఆ కోవకు చెందినదే, సోమందేపల్లి మండలం ఈదుల బళ్లాపురం గ్రామంలో ఓ దళిత రైతు కుటుంబం ఇంట చోటు చేసుకుంది. బాధత కుటుంబం నెత్తి నోరు బాదుకుంటున్నా కనికరించే అధికారులు కరువయ్యారు. న్యాయం చేయకపోతే కుటుంబం మొత్తం సామూహిక ఆత్మహత్య శరణ్యం అంటున్న ఓ దళిత కుటుంబం కన్నీటి గాథ. విషయానికి వస్తే.. ఈదుల బళ్లాపురం గ్రామానికి చెందిన నిరుపేద దళిత రైతు గంగప్పకు ప్రభుత్వం వారు సర్వే నెంబర్ 2/1బిలో 6.63 ఎకరాల విస్తీర్ణం గల డి పట్టాను స్వాతంత్ర్యం రాక మునుపే మంజూరు చేశారు. డిఆర్‌డిఐఎస్ నెం.321/1338 మేరకు ఇవ్వడం జరిగింది. ఈ భూమికి వారసులుగా గంగప్ప, కదిరప్ప, చిన్నప్ప, నరసింగప్ప, డి.నరసింగప్పలు ఉన్నారు. అందులో గంగప్ప వారసుడు ఎం.అంజినప్పకు 2/1బి5లో 1.28 ఎకరాల భూమి సంక్రమించింది. అంజినప్పకు ఇద్దరు కుమారులు నరసింహప్ప, అంజినప్ప, భార్య నంజమ్మలు ఉన్నారు. ఎం.అంజినప్ప మరణానంతరం వారి వారసులు వారి భూమికోసం ప్రయత్నించగా పెనుకొండకు చెందిన లక్ష్మయ్య ఆధీనంలో ఉన్నట్లు సూచాయగా తెలిసింది. 1బిలో చూడగా లక్ష్మయ్య పేరు రావడం జరిగింది. క్రయ విక్రయాలు జరిగిన విషయం కానీ, తదుపరి సమాచారం తన తండ్రి అంజినప్ప తమకు ఏనాడూ తెలుపలేదన్నారు. డి పట్టా భూమిని సదరు వ్యక్తి లక్ష్మయ్య 12-6-1986లో రిజిస్ట్రార్‌డాక్యుమెంటు నెం.7/1986లో పొంది ఉన్నారు. ఈ విషయమై లక్ష్మయ్యను ప్రశ్నింగా తాను కొనుగులో చేయడం జరిగిందని, ఆస్తికి అసలు వారసులు నేనేనని చెప్పుకురాగా అప్పటి ఉమ్మడి జిల్లా అనంతపురం కలెక్టరేట్‌లో 22-10-2020లో స్పందన కార్యక్రమంలో భూమి విషయమై వినతిపత్రం అందివ్వడం జరిగిందని నరసింహప్ప, అంజినప్పలు తెలిపారు. అయితే తాము అర్జీ ఇచ్చిన మూడేళ్ల తర్వాత 11-4-2023న సోమందేపల్లి కార్యాలయ సిబ్బంది, విఆర్‌ఓ ధంకన్న నౌకరుతో కలిసి ఇంటిలో ఎవరూ లేని సమయంలో భూమికి మాకు ఏమీ సంబంధం లేదని విషయాన్ని ధృవీకరిస్తున్నట్లు ఎండార్స్‌మెంట్ కాపీని ఇంటి వాకిలికి అంటించి వెళ్లిపోవడం జరగగా ఈ విషయమై రెవెన్యూ వారిని నిలదీయడం జరిగిందన్నారు. మీకు అస్సలు భూమి లేదు.. మీరెవెరు మాట్లాడటానికి అన్నట్లు అధికారులు మాట్లాడినట్లు తెలిపారు. మూడేళ్లుగా తాము కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ఏనాడూ పట్టించుకోని అధికారులు తహశీల్దారు సురేష్ కుమార్ బదిలీ రోజున ఎండార్స్ మెంట్ కాపీని జారీ చేయడం ఎంత వరకు సబబని వారు ప్రశ్నిస్తున్నారు. కూలీనాలీ పని చేసుకుని జీవనం గడుపుతున్న అతినిరుపేద దళిత కుటుంబం తమదని, న్యాయం జరగకపోతే ఇంటిల్లిపాది తహశీల్దారు కార్యాలయం ఎదుట ఆత్మహత్యలే శరణ్యమని వాపోతున్నారు. వీరికి జరిగిన అన్యాయంపై ఈదుల బళ్లాపురం గ్రామస్తులు కూడా బాహాటంగాచర్చిస్తు రైతు పక్షాన పోరాటానికి సిద్ధం అవుతామని ప్రకటిస్తుండటం గమనార్హం.

## ప్రభుత్వాసుపత్రిలో గర్భిణీలకు అన్నదానం చేసిన కోట్లరంగనాథ్


ప్రభుత్వాసుపత్రిలో అన్నదానం చేస్తున్న కోట్లరంగనాథ్

మడకశిర ఏప్రిల్ 14 ప్రభాతవార్త; పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం గణేష్ హోటల్ యజమాని తేదేపా మడకశిర మండల ప్రధాన కార్యదర్శి కోట్లరంగేగౌడు తేదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పుణ్య దంపతుల పేరుమీద గర్భిణీలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కల్లుమరి సర్పంచ్ క్లస్టర్ ఇంఛార్జ్ నాగరాజు, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కన్నా, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, మల్లేగౌడ్, కృష్టప్ప, రవీంద్రరెడ్డి, వీరకేతప్ప, నాగేంద్ర, లోకేష్, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ సురేష్‌బాబును సన్మానించిన బిజేపి నాయకులు


ఎస్ఐను సన్మానిస్తున్న బిజేపి నాయకులు

మడకశిర ఏప్రిల్ 14 ప్రభాతవార్త; పట్టణంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ సురేష్‌బాబును బిజేపి నాయకులు ఘనంగా సన్మానించారు. బిజేపి రాష్ట్ర కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంఛార్జ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఎస్ఐ సురేష్‌బాబుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మెళవాయి నాగరాజు,సీనియర్ నాయకులు కెఆర్‌వి గుప్తా, టీచర్ సెల్ కోకన్వీనర్ లక్ష్మీనారాయణ, మండల ఉపాధ్యక్షులు భానుదాస్, చిదానందనాయుడు, చీపులేటి నారాయణప్ప, నరసింహప్ప, పెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు


అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మడకశిర ఏప్రిల్ 14 ప్రభాతవార్త; బిజేపి ఆధ్వర్యంలో పట్టణంలోని పెనుకొండ రోడ్డులోని సుకన్య ఆసుపత్రి ఆవరణంలో శుక్రవారం భారత ముద్దుబిడ్డ రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి,ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజేపి రాష్ట్ర కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంఛార్జ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలో లేని సవిధాన భారత రాజ్యాంగం ఒక్క భారత దేశంలో మాత్రమే ఉందని అలాంటి భారతదేశంలో మనమందరం జన్మించడం అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో మెళవాయి నాగరాజు,సీనియర్ నాయకులు కెఆర్‌వి గుప్తా, టీచర్ సెల్ కోకన్వీనర్ లక్ష్మీనారాయణ, మండల ఉపాధ్యక్షులు భానుదాస్, చిదానందనాయుడు, నాగభూషణ్‌రెడ్డి, శివరాంరెడ్డి, తిప్పన్న, నారాయణ, నరసింహప్ప, దొడ్డచ్చ, పెన్నప్ప,కవితమ్మ,రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఎఇఓ కేశవపిళ్లై మృతి


మృతునికి నివాళులు అర్పిస్తున్న హుసేన్‌పీరా

గుత్తి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త గుత్తి మండల వ్యవసాయవిస్తరణాధికారిగా పదవీవిరమణ పొందిన కేశవపిళ్లై (76) అనారోగ్యం కారణంగా శుక్రవారం మృతి చెందారు. గత కొంతకాలంగా ఆయన మధుమేహవ్యాధితో బాధపడుతున్నారు. చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ సందర్భంగా మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైకాపా పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరాలు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వ్యవసాయాధికారిగా ఆయన పలు సేవలు అందించాలని కొనియాడారు. వారి కుటుంబానికి అండగా వుంటామని పేర్కొన్నారు. అదేవిధంగా వ్యవసాయశాఖ అధికారులు తమ సంతాపం వ్యక్తం చేశారు.

## క్రమశిక్షణతో కూడిన ఉపవాసదీక్షల మాసమే రంజాన్


ఇఫ్తార్ విందులో వడ్డిస్తున్న సిఐ, ఎస్ఐలు

బత్తలపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : రంజాన్ మాసం అంటేనే క్రమశిక్షణతో కూడిన ఉపవాసదీక్షల మాసమని, ముస్లింల పవిత్రమైన మాసంగా రంజాన్ నిలుస్తుందని సిఐ మన్సూరుద్దీన్, ఎస్ఐ శ్రీహర్షలు అన్నారు. శుక్రవారం రాత్రి రంజాన్ మాసంను పురస్కరించుకుని బత్తలపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఇఫార్ విందును ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ముస్లింలతో కలసి వారు ప్రత్యేక ప్రార్దనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తోటి వారితో సత్ప్రవర్తన కలిగి, కలసి మెలసి జీవించినపుడే అనుబంధాలు పెరుగుతాయన్నారు. ముస్లింల పవిత్రమాసంలో ఎంతోనిష్టతో ఉపవాసదీక్షలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు సోమశేఖరమూర్తి, ఖాసీం, సిబ్బందితో పాటు ముత్తవల్లి జిలాన్‌సాబ్, కార్యదర్శి షెక్షావలి, బాబావలి, బాబ్‌జాన్, జిక్రియా, మాబూ సాబ్, అబ్దుల్ రజాక్‌తో పాటు పలువురు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## మంత్రి పెద్దిరెడ్డికి ఘణస్వాగతం


మంత్రికి స్వాగతం పలుకుతున్న ఏపి కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు

బత్తలపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : మండలకేంద్రంలో రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి వైకాపా నాయకులు ఘణస్వాగతం పలికారు. శుక్రవారం మంత్రి కదిరి నుండి అనంతపురం వెళుతున్న విషయం తెలుసుకున్న రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, డిసిఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంనరదశేఖర్‌రెడ్డి, మండల కన్వీనర్ బయపరెడ్డి, వైకాపా నాయకులు మండలంలోని టోల్‌గేటువద్ద మంత్రికి శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. ఈ సందర్బంగా నాయకులు మంత్రితో ఫోటోలు దిగేందుకు ఎగబడ్డారు. ఈ కార్యక్రమంలోవైకాపా నాయకులు అశ్వర్ద, భాస్కర్‌రెడ్డి, పుల్లయ్య, రాంభూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండలో ప్రారంభమైన అగ్నిమాపక వారోత్సవాలు

### - అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆర్టీసీ డీయం బాలాజీదయాల్


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్టీసీ డీయం బాలాజీదయాల్


అమరవీరుల ఆత్మశాంతికై మౌనం పాటిస్తున్న ఫైర్ ఆఫీసర్ నాగలింగయ్య సిబ్బంది

ఉరవకొండ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : అగ్నిమాపక వారోత్సవాలు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవలశాఖ ఆధ్వర్యంలో ఉరవకొండలో ఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని అగ్నిమాపక కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నాగలింగయ్య అధ్యక్షత వహించగా ఆర్టీసీ డిపో మేనేజర్ బాలాజీ దయాల్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అగ్నిమాపక పరికరాలకు పూజలుచేసి దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో మరణించిన అగ్నిమాపక సిబ్బంది ఆత్మశాంతికై రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిధి బాలాజీదయాల్ మాట్లాడుతూ విపత్తులు, అగ్నిప్రమాదాల సమయంలో అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించడం ద్వారా ఆస్థి, ప్రాణ నష్టాలు నివారించబడుతున్నాయని కొనియాడారు. స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నాగలింగయ్య మాట్లాడుతూ వారం రోజులపాటు జరిగే కార్యక్రమంలో ప్రజలకు విపత్తులు, అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

## బీయంఎస్ జాతీయ ఉపాధ్యక్షురాలిగా కె.వి.పద్మావతి


బి.యం.ఎస్.జాతీయ ఉపాధ్యక్షురాలిగా ఎన్నికైన కె.వి.పద్మావతి

ఉరవకొండ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ ఉపాధ్యక్షురాలిగా ఉరవకొండ మండల పరిధిలోని వెలిగొండ గ్రామానికి చెందిన విశ్రాంత అంగన్‌వాడీ కార్యకర్త కె.వి.పద్మావతి ఎన్నికయ్యారు. ఈనెల 7,8,9 తేదీల్లో బీహార్ రాష్ట్ర రాజధాని పట్నాలో జరిగిన బీయంఎస్ 20వ మహాసభల్లో ఈమేరకు ఆమెను జాతీయ ఉపాధ్యక్షురాలిగా నియమిస్తూ నాయకత్వం నిర్ణయం తీసుకుంది. సాధారణ అంగన్‌వాడీ కార్యకర్తగా పనిచేస్తూ అంచెలంచెలుగా ఎదిగి గుర్తింపు తెచ్చుకొని జాతీయ ఉపాధ్యక్షురాలిగా నియమితులు కావడంపై ఉరవకొండ ప్రాంత బీయంఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందరర్భంగా కె.వి.పద్మావతి విలేఖరులతో మాట్లాడుతూ తనపై నమ్మక ముంచి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ కార్మికుల సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి


అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఉరవకొండ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : స్వతంత్ర సమరయోధుడు, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి శుక్రవారం ఉరవకొండ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. స్థానిక క్లాక్‌టవర్ వద్దగల బి.ఆర్.అంబేద్కర్ విగ్రహంకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ సమాజంలో ఆధిపత్య ధోరణులపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. కుల వివక్షను రూపుమాపడానికి ఆయన జీవితాంతం యుద్ధమే చేశారని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడటమే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు తాటిచర్ల సుధాకర్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు రేగటి చెన్నప్ప, పీసీసీ డెలిగేట్ వడ్ల ఆంజినేయులు, డీసీసీ ప్రధాన కార్యదర్శి అబ్బాస్, కార్యదర్శి సోనియా శీనా, ఉరవకొండ మండల కన్వీనర్ ఇంద్రావతి ఓబులేసు, కిసాన్‌సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు అమర్‌నాథ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పోసా రాము, విడపనకల్లు మండలం కన్వీనర్ చెట్ల రాముడు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్నదే సీయం లక్ష్యం

### -ఈబీసీ నేస్తం లబ్దిదారులతో సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి-లబ్దిదారులతో కలిసి సీయం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : అగ్రవర్ణాల్లోని పేద మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలోని స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో శుక్రవారం ఎంపీడీఓ చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన ఈబీసీ నేస్తం లబ్దిదారులతో ప్రత్యేక సమావేశంకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. తొలుత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ఈబీసీ నేస్తం లబ్దిదారులతో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల మహిళలతోపాటు అగ్రవర్ణాల్లోని పేద మహిళలను ఆదుకోవడానికి వైసీపీ ప్రభుత్వ ఈబీసీ నేస్తం పథకాన్ని అమలు చేస్తూ వరుసగా రెండో ఏడాది ఒక్కొక్క మహిళకు 15వేల రూపాయల ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. ప్రభుత్వం అందించే సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీనుగ లలిత, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, ఎంపీపీ చందా చంద్రమ్మ, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

### -ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ


అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఉరవకొండ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు శుక్రవారం ఉరవకొండ పట్టణంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ర్యాలీగా క్లాక్‌టవర్ కూడళికి చేరుకున్న ఉద్యోగులు అక్కడి బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం ప్రభుత్వాసుపత్రికి చేరుకొని రోగులకు పండ్లు, బ్రెడుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆప్తమాలజిస్టు రాజేష్‌నాయక్, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మీనుగ భాస్కర్‌బాబు, కార్యదర్శి సాకే భాస్కర్, గౌరవ అధ్యక్షులు ఎర్రిస్వామి, కార్యనిర్వాహక కార్యదర్శి దుర్గాప్రసాద్, సభ్యులు దేవరాజు, సాయి వంశీకృష్ణ, ఎన్నప్ప, రామకృష్ణ, మనోహర్, కిషోర్, సురేష్ పాల్గొన్నారు.

## అపర మేధావి అంబేద్కర్

### -నివాళులర్పించిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి



డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : భారత జాతి గర్వించదగ్గ అపరమేధావుల్లో అగ్రగణ్యుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అభివర్ణించారు. శుక్రవారం పుట్పర్తి లోని తన క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనను స్మరించుకునాన్రు. ఈసందర్భంగా అంబేద్కర్ ఉద్దేశించి ప్రసంగించారు. బహుముఖ ప్రజ్ఞాశాలి, సామాజిక, రాజకీయ, ఆర్థిక, ఆధ్యాత్మిక,న్యాయ అన్ని రంగాల్లో అపార జ్ఞానశీలి అన్నారు.ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య భారతదేశానికి రాజ్యాంగ రూపకర్తగా ఆజన్మాంతం నిలిచారన్నారు. బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపి అన్ని వర్గాల సమసమానత్వాన్ని నిలిపిన మహనీయుడని, ఒక్క భారతదేశమే కాకుండా యావత్ ప్రపంచం చేత మన్ననలను పొందిన మహనీయుడుఅంబేద్కర్ అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆహోరాహరం కృషి చేస్తున్నారన్నారు. అనంతరం దళితులతో కలసి డప్పు వాయించి అంబేద్కర్ జయంతి వేడుకలను అందరితో కలసి ఆనందోత్సాహ మధ్య జరుపుకున్నారు.

## అన్ని వర్గాలకు ఆదర్శ మూర్తి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

### -ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి


అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రసంగిస్తున్న ఎస్‌పి మాధవ రెడ్డి

పుట్టపర్తి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : బడుగు బలహీన వర్గాల ఆరాధ్యదైవం, అన్ని వర్గాలకు ఆదర్శమూర్తి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి ఎస్‌పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్‌పి మాట్లాడుతూ, దేశానికి దిశా నిర్దేశ్యం చేసి ఎన్నో పదవులు అలంకరించి ఆ పదవులకే వన్నె తెచ్చిన మహనీయుడు డాక్టర్ అంబేద్కర్ అని, రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాలు సమానత్వం ఉండాలని, సమాన వేతనాలు, సమాన అవకాశాలు ఉండాలని రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించిన మహనీయుడన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలుతో దేశంలో కుల,మత,లింగ భేధాలు లేకుండా అందరికీ సమాన హక్కులు, సమసమానత్వం చేకూరిందని, అలాంటి మహనీయుని ఆశయ సాధన కొరకు మనమంతా పునరాంకితులు కావాలని ఎస్‌పి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పితో పాటు అదనపు ఎస్‌పి కె.వి.రామకృష్ణప్రసాద్, ఎస్‌బి డిఎస్‌పి ఉమా మహేశ్వర్ రెడ్డి, ఎఆర్ డిఎస్‌పి జడ్.విజయ్‌కుమార్, ఎస్‌బిసిఐ రవీందర్ రెడ్డి, ఆర్ఐలు టైటాస్,శ్రీశైలం రెడ్డి, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ చంద్రశేఖర్, ఎఆర్‌సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు, పోలీస్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

